క్లుప్తంగా

నర్సింగ్ కోర్సులో ఉచిత శిక్షణ

కురవి: నర్సింగ్ అసిస్టెంట్ కోర్సులో ఉచిత శిక్షణ కోసం దరఖాస్తులు చేసుకోవాలని ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ సింగు సరిత సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని ప్రథం హెల్త్ కేర్ శిక్షణ కేంద్రంలో రెండు నెలలపాటు శిక్షణ ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు. శిక్షణ పూర్తయ్యాక ప్రముఖ ఆస్పత్రుల్లో ఉద్యోగం కల్పిస్తారన్నారు. 18నుంచి 30 ఏళ్ల వయసు కలిగి ఉండి, 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, ఏఎన్‌ఎం, జీఎన్‌ఎం, డిప్లొమా, ఏదేని ఒకేషనల్ కోర్సు ఉండాలన్నారు. ఆధార్‌కార్డు, 10వ తరగతి మెమో జిరాక్స్, మూడు ఫొటోలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుకు చివరి తేదీ ఈనెల 13వరకు ఉందని పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ప్రథమ్ హెల్త్‌కేర్ శిక్షణ కేంద్రం ఆలమాస్‌గూడ హైదరాబాద్‌లోని నంబర్ 90002 03952 సంప్రదించాలని సూచించారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక



నెల్లికుదురు: రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు మండలంలోని ఆలేరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని యాట సిరిచందన ఎంపికైనట్లు హెచ్‌ఎం రామదాసు సోమవారం తెలిపారు. ఈనెల 13, 14, 15న ఖమ్మం జిల్లా కల్లూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు.

తెలంగాణ పిండివంటల ప్రదర్శన



కేసముద్రం: ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని జెడ్పీహైస్కూల్‌లో తెలంగాణ సంప్రదాయక వంటలు, పిండి వంటలను సోమవారం ప్రదర్శించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నైపుణ్యం పెంచుకోవాలి



మహబూబాబాద్: వృత్తిలో నైపుణాన్ని పెంచుకోవాలని అప్పుడే ఆదాయం పెరుగుతుందని సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ డాక్టర్ నాగవాణి అన్నారు. స్థానిక దైవ కృప వెల్ఫేర్ సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత మగ్గం శిక్షణా కేంద్రంను సోమవారం ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. మహిళలు అన్నిరంగాల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో సీడబ్ల్యూసీ మెంబర్లు డేవిడ్, అశోక్, సొసైటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీకాంత్, డీసీపీఓ వీరన్న , దైవ కృప వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకుడు లోకేష్, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్యాన్ని ఆదరించండి



కురవి: ఆయుర్వేద వైద్యాన్ని ఆదరించి ఆరోగ్యంగా ఉండాలని ఆయుష్ శాఖ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శ్రావణ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వైద్యులు మంజుల దేవి, వసుంధర దేవి, ఫార్మసిస్టులు హిందుమతి, మనోహర్ పాల్గొన్నారు.

జేవీవీ జిల్లా ఉపాధ్యక్షుడిగా యాకాంతంగౌడ్



కేసముద్రం: జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడిగా కేసముద్రంవిలేజ్‌లోని శ్రీవివేకవర్ధిని హైస్కూల్ కరస్పాండెంట్ చిర్ర యాకాంతంగౌడ్ సోమవారం ఎన్నికయ్యాడు.

స్పాట్ కౌన్సెలింగ్

మహబూబాబాద్ అర్బన్: జిల్లాలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులం విద్యాలయంలో ఖాళీగా ఉన్న ఐదో తరగతి నుంచి తొమ్మిదో తరగతి సీట్లకు స్పాట్ కౌన్సెలింగ్ ఈనెల 12వ తేదీన ఖమ్మం అంబేడ్కర్ జూనియర్ కళాశాలలో ఉదయం 10గంటలకు నిర్వహిస్తున్నట్లు గురుకులాల జోనల్ అధికారి స్వరూపరాణి సోమవారం తెలిపారు.

ప్రజలను జాగృతం చేసిన కవి

కాళోజీ నారాయణరావుకు ఘన నివాళి

ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకుని సోమవారం తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ.. తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని తన రచనల ద్వారా ఎలుగెత్తి ప్రజలను జాగృతం చేసిన ఏకైక కవి కాళోజీ అన్నారు. - సాక్షి నెట్‌వర్క్



మహబూబాబాద్: కాళోజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్, తదితరులు



మహబూబాబాద్ అర్బన్: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నివాళులర్పిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు



మహబూబాబాద్ రూరల్: మాధవాపురం ఉన్నత పాఠశాలలో..



కేసముద్రంవిలేజ్‌లోని శ్రీవివేకవర్ధిని హైస్కూల్‌లో..



తొర్రూరు: తహసీల్దారు కార్యాలయంలో..



దంతాలపల్లి: బాలకవి సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు



గూడూరు: మచ్చర్ల ఎంపీపీఎస్‌లో..



దోర్నకల్ మున్సిపల్ కార్యాలయంలో..



కురవి: మొద్గులగూడెంలో..



బయ్యారం: జూనియర్ కళాశాలలో..



గార్ల: జూనియర్ కళాశాలలో..



మరిపెడలో..



కొత్తగూడ: నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



మహబూబాబాద్‌లో..

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

గూడూరు: పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని సీడీపీఓ విజయలక్ష్మి అన్నారు. మండలంలోని గుండెంగ ఐసీడీఎస్ సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో సోమవారం రైతువేదికలో పోషణమాసంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు మంజుల, శ్యామల, చైతన్య పాల్గొన్నారు.

మరిపెడ రూరల్: పోషకాహారంతోనే సంపూర్ణమైన ఆరోగ్యం లభిస్తుందని మూన్యతండా అంగన్‌వాడీ టీచర్ గంధసిరి కనకమ్మ అన్నారు. మండలంలోని నీలికుర్తి సెక్టార్ మూన్యతండా అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు కవిత, శిరీష, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.



గూడూరు: గుండెంగలో పోషణ మాసోత్సవ వేడుకలు

హాస్టల్‌ను పునఃప్రారంభించాలి



హాస్టల్ ఎదుట నిరసన తెలుపుతున్న విద్యార్థినులు

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని అనంతారం మోడల్ స్కూల్ హాస్టల్‌ను పునఃప్రారంభించాలని మోడల్ స్కూల్ కళాశాల విద్యార్థినులు సోమవారం హాస్టల్ ముందు సోమవారం నిరసన తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. హాస్టల్‌లో సరైన వసతులు లేవని, ఉన్న విద్యార్థులకు పౌష్టికాహారం, మెనూ ప్రకారం భోజనం అందించడం లేదన్నారు. హాస్టల్‌లో అనేక సమస్యలు హాస్టల్‌లో ఉన్నాయన్నారు. సెలవుల అనంతరం హాస్టల్‌ను ప్రారంభించడం లేదని, తరచూ సెలవులు ప్రకటించడంతో కళాశాలకు వెళ్లి చదవలేకపోతున్నామన్నారు. డీఈఓ వెంటనే స్పందించి మోడల్ స్కూల్ హాస్టలను పునఃప్రారంభించాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థినులు దీపిక, మృదుల, మాధుమిత, వైష్ణవి, గౌరినందన పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



మహబూబాబాద్: ఆర్థికసాయం చేస్తున్న మిత్రులు



దోర్నకల్‌లో..

మహబూబాబాద్ రూరల్: మండలంలోని సీత్లాతండా గ్రామానికి చెందిన అజ్మీర రమేష్ కుడికాలుకు గాయమై మోకాలి వరకు తొలగించారు. దీంతో సోమవారం రమేశ్ మిత్రులు రూ.35వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో హరికృష్ణ, అశోక్, సరేష్, హేమ, రాజకుమార్, నవీన్ పాల్గొన్నారు.

దోర్నకల్: ఖమ్మంలో ఆకేరు వరద పొంగి నువ్వుల వీరయ్య ఇల్లు మునిగి తీవ్ర నష్టం జరిగింది. దీంతో వీరయ్య మిత్రులు వరద నష్టం గురించి తెలుసుకుని తమ వంతుగా రూ.34వేల ఆర్థికసాయం అందించి అండగా నిలిచారు.

మిత్రుడి కుటుంబానికి చేయూత

తొర్రూరు రూరల్: ప్రమాదవశాత్తు వాగులో పడి ఇటీవల మృతి చెందిన గుండాల నర్సయ్య కుటుంబానికి మృతుడి స్నేహితులు బాధిత కుటుంబానికి రూ.10వేల నగదు అందించారు. కార్యక్రమంలో స్నేహితులు ప్రవీణ్‌రెడ్డి, సైదులు, వెంకన్న, వెంకటేశ్వర్లు, సుందర్, ఐలయ్య పాల్గొన్నారు.

రూ.25వేల ఆర్థికసాయం

గార్ల: ఇటీవల ఆకేరు వాగులో వరద ఉధృతికి కారుతో సహా కొట్టుకుపోయి మృతి చెందిన తండ్రి, కూతురు యువ శాస్త్రవేత్త అశ్విని, ఆమె తండ్రి మోతీలాల్ కుటుంబానికి టీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం రూ.25వేల నగదును సోమవారం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు శివ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్, బోజ్యా నాయక్, వీరు, రమేశ్, చిన్న పాల్గొన్నారు.

'మావో'కు ఘన నివాళి



తొర్రూరు: నివాళులర్పిస్తున్న నాయకులు

సాక్షినెట్‌వర్క్: మార్క్సిస్టు మావో వర్ధంతిని సోమవారం సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి సోమవారం నివాళులర్పించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా పీడిత ప్రజలను సంఘటిత పరిచి విముక్తి వైపు నడిపించిన మహానాయకుడు మావో అని కొనియాడారు.



నెహ్రూసెంటర్: నివాళులర్పిస్తున్న నాయకులు



మహబూబాబాద్ రూరల్: సమావేశంలో మాట్లాడుతున్న మదార్

వైద్యశిబిరం తనిఖీ

దోర్నకల్: మండలంలోని ముల్కలపల్లి ఎస్సీ కాలనీ ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని సోమవారం డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ ప్రమీల తనిఖీ చేశారు. వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, గ్రామస్తులకు అనారోగ్య సమస్యలు తలెత్తితే సిబ్బంది వెంటనే స్పందించాలని ఆదేశించారు.

నర్సింహులపేట: మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన వైద్యశిబిరంను తహసీల్దార్ చప్పిడి నాగరాజు తనిఖీ చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి చైతన్య, హెచ్‌వీలు సుజాత, అన్వేష్, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

కల్వర్టు పరిశీలన

కేసముద్రం: కేసముద్రంస్టేషన్‌లోని ఆర్‌యూబీ నుంచి వచ్చే కాల్వను, కల్వర్టులను పీఆర్ ఎస్‌ఈ అజయ్‌కుమార్ సోమవారం పరిశీలించారు. ఇటీవల కురిసిన భారీవర్షాలతో వరదనీరు ఇళ్లల్లోకి, దుకాణాల్లోకి చేరడంతో తీవ్రంగా నష్టం వాటిల్లింది. త్వరలోనే పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఈఈ విద్యాసాగర్, డీఈ రాంబాబు, ఏఈ మానస పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

తొర్రూరు రూరల్: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీఓ నర్సింగరావు కోరారు. మండలంలోని అమ్మాపురం గ్రామంలో వైద్య ఆరోగ్యశాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని సోమవారం ఎంపీడీఓ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీఓ పూర్ణచందర్, కార్యదర్శి, వైద్యులు పాల్గొన్నారు..

రైతులను ఆదుకోవాలి

కురవి: భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు పరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని సీపీఎం నాయకుడు మాలోత్ కిషన్‌నాయక్ డిమాండ్ చేశాడు. సోమవారం మండలంలోని బలపాల శివారు లింగ్యాతండాలో పంచాయతీ కార్యదర్శికి సీపీఎం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో నాయకులు కిషన్, బానోత్ సక్రాం, మాలోత్ వీరన్న, కౌసల్య పాల్గొన్నారు.

కొనసాగుతున్న దాతల చేయూత

కేసముద్రం: మండల కేంద్రంలోని వరద బాధితులకు కేసముద్రంస్టేషన్ మాజీ సర్పంచ్ జాటోత్ సుజాతహరీశ్‌నాయక్ ఆధ్వర్యంలో 110 కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 15కేజీల చొప్పున బియ్యాన్ని సోమవారం అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ దామోదర్, ఎస్సై మురళీధర్‌రాజు పాల్గొన్నారు.

దంతాలపల్లి: మండలంలోని విద్యాశాఖలో జెడ్పీఎస్‌ఎస్ ముప్పారం కాలనీలో సీఆర్‌పీగా కవిత విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ఖమ్మంలో ఉన్న ఆమె ఇల్లు వరదల్లో మునిగి పూర్తిగా దెబ్బతిన్నది. ఆమెకు చేయూతగా మండల పీఆర్టీయూ సంఘం రూ.53వేలు, టీపీటీఎఫ్ రూ.22వేలు, టీపీయూఎస్ రూ.22వేలు, సీఆర్‌పీలు రూ.14వేలు ఆర్థికసాయంగా అందించారు. కార్యక్రమంలో ఎంఈఓ రాము, కాంప్లెక్స్ హెచ్‌ఎం వేణుమాధవరెడ్డి, రాగిరి చంద్రశేఖర్, బీరవెల్లి మహేందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, గొడిశాల రఘు పాల్గొన్నారు.

10క్వింటాళ్ల బియ్యం అందజేత

గార్ల: ఖమ్మంలో మున్నేరు పరివాహక ప్రాంతాల వరద బాధితుల కోసం ఫ్రెండ్స్ గ్రూప్ ఆధ్వర్యంలో 10క్వింటాళ్ల బియ్యం సేకరించి సోమవారం ఖమ్మంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫ్రెండ్స్ గ్రూపు సభ్యులు ఎండి షబ్బీర్‌ఖాన్, ఎస్‌కె అబ్జల్, ఆగాల రాముడు, విజయ్‌సాయి పాల్గొన్నారు.

అటవీ అధికారుల చేయూత

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రం శివారు లోగల సోనియాగాంధీ కాలనీ వరద బాధితులకు సోమవారం అటవీ శాఖ అధికారులు నిత్యావసరాలను అందజేశారు. కార్యక్రమంలో ఎఫ్‌ఆర్‌ఓలు జ్యోత్స్నాదేవి, రేణుక, డీఆర్‌ఓలు నాగరాజు, సురేష్, ఎఫ్‌ఎస్‌ఓలు, ఎఫ్‌బీఓలు పాల్గొన్నారు.

మరిపెడ రూరల్: ముంపు గ్రామాలైన మరిపెడ మండలం బాల్నిధర్మారం, సీతారాంతండా వరద బాధితులకు రూరల్ డెవలప్‌మెంట్ సర్వీసెస్, ఏబీడీ ఇండియా సంస్థల సహకారంతో రైతు స్వరాజ్య వేదిక, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో 80 కుటుంబాలకు నిత్యావసర సరుకులు సోమవారం పంపిణీ చేశారు. మరిపెడ డివిజన్ ఫర్టిలైజర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉల్లెపల్లి వరద బాధితులకు సోమవారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.

దోర్నకల్: మహబూబాబాద్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ముల్కలపల్లిలో, సీరోలు మండలం కాంపెల్లికి చెందిన ప్లాంట్ లిపిడ్స్ ప్రైవేట్ లిమిటెడ్స్ ఆధ్వర్యంలో మోదుగ్గడ్డతండాలో నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ నర్మద, తహసీల్దార్ శారద, ఎంపీడీఓ శ్రీనివాస నాయక్, ఆర్‌ఐ వీరన్న, ఎంపీఓ మున్వర్ అలీ పాల్గొన్నారు.



మహబూబాబాద్ రూరల్: సరుకులు పంపిణీ చేస్తున్న అటవీ శాఖ అధికారులు



కేసముద్రం: సరుకులు పంపిణీ చేస్తున్న తహసీల్దార్, ఎస్సై



దంతాలపల్లి: కవితకు నగదు అందజేస్తున్న ఉపాధ్యాయులు

సంక్షిప్త సమాచారం

సన్మానం

తొర్రూరు: తొర్రూరు ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎంగా పని చేసి పదోన్నతిపై చిట్యాల ఎంపీపీఎస్ హెచ్‌ఎంగా వెళ్లిన గుంటుక యాకయ్యను సోమవారం పాఠశాలలో ఉపాధ్యాయులు సత్కరించారు. హెచ్‌ఎం పాఠశాలకు ఎలక్ట్రిక్ స్కూల్ బెల్ బహూకరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శారద, ఉపాధ్యాయులు రాయల్, హైమావతి, రేణుక, రిజ్వానా, హుస్సేన్ పాల్గొన్నారు.

తక్షణసాయం అందించాలి

మరిపెడ: భారీ వర్షాలకు నష్టపోయిన బాధితులకు తక్షణసాయం అందించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బానాల రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు.

బియ్యం అందజేత

కురవి: మండల కేంద్రంలో తండ్రిని, నాన్నమ్మను కోల్పోయి అనాథగా మారిన పసివాడు గుడిమల్ల తరుణ్‌ను టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్‌తోపాటు సంఘం సభ్యులు సోమవారం తక్షణ సాయంగా 25కేజీల బియ్యంను అందజేశారు.

ప్రతీ రైతుకు న్యాయం చేస్తాం..

కురవి: భారీవర్షాలకు నష్టపోయిన ప్రతీ రైతుకు న్యాయం చేస్తామని మండల వ్యవసాయ శాఖ అధికారి నరసింహారావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో వర్షాలతో దెబ్బతిన్న వరి పొలాలను ఆయన పరిశీలించారు.

సభ్యత్వ నమోదు

తొర్రూరు రూరల్: మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో పీఆర్‌టీయూ సంఘం నాయకులు సోమవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డి, విప్లవ్‌రెడ్డి, ముత్తిలింగం, లింగమూర్తి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

260మందికి రుణమాఫీ

కొత్తగూడ: మండల కేంద్రంలోని ఇండియన్ బ్యాంకులో రుణాలు తీసుకున్న 500 మంది రైతుల్లో 260 మందికి రుణమాఫీ వచ్చిందని బ్యాంక్ మేనేజర్ నరేష్ సోమవారం తెలిపారు. మిగతా 240 మంది రైతులకు టెక్నికల్ కారణాలతో మాఫీ నిధులు జమకాలేదన్నారు.

సావిత్రమ్మ మృతి తీరనిలోటు

మహబూబాబాద్ రూరల్: అన్యాయానికి గురైన మహిళలకు అండదండగా నిలిచిన సూర్నపు సావిత్రమ్మ మృతి తీరనిలోటని ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్, సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు జి.నాగయ్య అన్నారు. సీపీఎం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సూర్నపు సోమయ్య సతీమణి సావిత్రమ్మ అంత్యక్రియలు జిల్లా కేంద్రంలోని వైకుంఠధామంలో సోమవారం నిర్వహించగా సాదుల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సంతాప సభలో వారు మాట్లాడారు.

కూలిన పెంకుటిల్లు



గార్ల: గార్లలోని పుట్టకోట బజారుకు చెందిన మస్న ప్రసాద్ పెంకుటిల్లు సోమవారం కుప్పకూలి నేలమట్టమైంది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది.

పాడెమోసిన 'ఎర్రబెల్లి'


పెద్దవంగర: అనారోగ్యంతో మృతి చెందిన సీనియర్ జర్నలిస్టు జలగం శేఖర్ అంత్యక్రియల్లో మాజీ మంత్రి దయాకర్‌రావు పాల్గొని అతనితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుని కంటతడి పెట్టుకున్నారు. పాడె మోసి జర్నలిస్టుతో ఉన్న అనుబంధాన్ని చాటుకున్నారు. బీఆర్‌ఎస్ తరఫున కుటుంబాన్ని ఆదుకుంటామని తెలిపారు.

సరుకుల పంపిణీ

నెల్లికుదురు: ఇటీవల వరదల్లో మరణించిన శాస్త్రవేత్త డాక్టర్ నూనావత్ అశ్విన్ గౌరవార్థం డీఎస్‌ఆర్ గ్రూప్ సంస్థ ఆధ్వర్యంలో 100మందికి నిత్యావసర సరుకులను మండల ప్రత్యేక అధికారి మరిన్న చేతుల మీదుగా సోమవారం అందించారు. కార్యక్రమంలో వంగ శ్రీనివాస్ గౌడ్, బాలరాజు, రవిందర్‌రావు, కృష్ణంరాజు పాల్గొన్నారు.

సేవాలాల్ సేన ఆవిర్భావ వేడుకలు

బయ్యారం: సేవాలాల్ సేన ఆవిర్భావ వేడుకలను సోమవారం బయ్యారంలో సంఘం నాయకులు నిర్వహించారు. సంఘం నాయకుడు వీరన్న నాయక్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు.



తెగిన ఆకేరు ఆనకట్ట

చిన్నగూడూరు: ఇటీవల కురిసిన భారీ వర్షాల వరద తాకిడికి మండల కేంద్రంలో గల ఆకేరు వాగులో రైతుల సాగు నీరుకోసం నిర్మించిన ఆనకట్ట కొంత భాగం సోమవారం తెగిపోయింది.